క్లుప్తంగా

గుండాలలో భారీ వర్షం

గుండాల: చాలా రోజుల తర్వాత ఆళ్లపల్లి, గుండాల మండలాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు ఉగ్రరూపం దాల్చాయి. గత రెండు రోజులుగా ఓ మోస్తరు వర్షాలు కురుస్తుండగా గురువారం తెల్లవారు జాము నుంచి భారీ వర్షం పడింది. దీంతో ఆయా మండలాల్లో కిన్నెరసాని, మల్లన్న వాగు, ఏడుమెళికల వాగు, జల్లేరు వాగులు ఉధృతంగా ప్రవహించాయి. దీంతో పలు గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెరువులు, కుంటల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. నిన్నమొన్నటి వరకు వర్షాలు లేక పంటలు వాడిపోయే పరిస్థితి వచ్చింది. ఈ వానలు పంటలకు ప్రాణాలు పోశాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

మణుగూరురూరల్: పినపాక నియోజకవర్గంలోని అర్హత గల ప్రతీ ఒక్కరికి పథకాలు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషి చేస్తున్నారని మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్ ప్రాంతంలో గురువారం కేసీఆర్ పల్లె ప్రగతిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రాంత వాసులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రేగా కాంతారావు పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, బాబుజాని, లక్ష్మీశెట్టి ప్రసాద్, శ్రీనివాసరావు, కోటమ్మ, సుధా వెంకటేశ్వర్లు, తాళ్లూరి రమణ, నరసింహారావు, కుమ్మరికుంట్ల రమేష్, ముజాకర్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

బూర్గంపాడు: లక్ష్మీపురం గ్రామంలో గ్రామదేవత ముత్యాలమ్మవారి విగ్రహ ప్రతిష్టామహోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. నూతనంగా నిర్మించిన ఆలయంలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సతీమణి సుధారాణి, జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి దంపతులు, సర్పంచ్ సోంపాక నాగమణి, ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోతిరెడ్డి గోవిందరెడ్డి, వార్డు సభ్యులు పాలం దివాకర్ రెడ్డి, కొనకంచి గురవయ్య, గుజ్జుల వెంకటేశ్వరరెడ్డి, నల్లమోతు సురేష్, ఏటుకూరి కోటయ్య, చిన్న అప్పారావు, వీరయ్య, పెద్ద అప్పారావు, జక్కంపూడి నాగేశ్వరరావు, నన్నపనేని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ బీఆర్ఎస్

అశ్వాపురం: బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామ పంచాయతీలోని కోరెంవారి గుంపు గ్రామంలో గురువారం గడప గడపకూ బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేగా కాంతారావు హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా గిరిజనులకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

దమ్మపేట: సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చిత్రపటాలకు మండల పరిధిలోని మందలపల్లి గ్రామస్తులు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. మందలపల్లి గ్రామానికి రెండు అంతర్గత బీటీ రోడ్లు మంజూరు అయిన సందర్భంగా గ్రామస్తులు ఈ పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మడివి దుర్గ, కోఆప్షన్ ఎంపీటీసీ సభ్యుడు బుడే, దేవరపల్లి అజయ్‌కుమార్, నల్లగుల్ల సత్యనారాయణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పినపాక, అశ్వారావుపేట స్థానాలకు దరఖాస్తు

అశ్వాపురం: బీజేపీ అధిష్టానం ఆదేశిస్తే పినపాక, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పోటీకి సిద్ధమని రెండు నియోజకవర్గాలకు గురువారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా భారజల కర్మాగారం ఉద్యోగ సంఘం మాజీ అధ్యక్షుడు పాద్య కేశవరావు దరఖాస్తు అందజేశారు. తన పూర్తి బయోడెటాను సమర్పించారు.

టీడీపీ సీనియర్ నాయకురాలు మృతి

గుండాల: మండల కేంద్రానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు తవిడిశెట్టి రాజ్యలక్ష్మి(87) గురువారం మృతి చెందారు. గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో ఉండడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించగా.. గురువారం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మృత్యువాతకు గురైంది. సీనియర్ ఎన్టీఆర్ నేతృత్వంలో పార్టీ ఉద్భవించిన నాటి నుంచి టీడీపీలో ఉన్న రాజ్యలక్ష్మి.. నేటి వరకూ పార్టీ మారలేదు. అయితే గురువారమే ఈమె మనుమరాలు వివాహం జరిగింది. ఆపై కొన్ని గంటలకే రాజ్యలక్ష్మి మృతి చెందారు. ఒకే రోజు అటు వివాహం, ఇటు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని ఆలయాల్లో అర్చకులు అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు. భక్తులు ఆలయంలో పూజలు చేసి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉట్టికొట్టే కార్యక్రమాలను ఏర్పాటు చేయగా భక్తులు పాల్గొన్నారు. శోభా యాత్రలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని తల్లిదండ్రులు పూజాది కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో అలంకరించారు.

– సాక్షి నెట్‌వర్క్



మణుగూరురూరల్: ఉట్టి కొడుతున్న యువత



అన్నపురెడ్డిపల్లి: స్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకుడు, భక్తులు



దమ్మపేట: కృష్ణుడి వేషధారణలో బాలలు



బూర్గంపాడు: సారపాక బ్రిలియంట్ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కరకగూడెం: కృష్ణ, యశోద వేషధారణలో చిన్నారులు



దుమ్ముగూడెం: లక్ష్మీనగరం గ్రామంలో ఉట్టి కొడుతున్న యువకులు, బాలలు



ములకలపల్లి: శ్రీకృష్ణుడి వేషధారణలో శిశుమందిర్ చిన్నారులు



భద్రాచలంటౌన్: శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



దుమ్ముగూడెం: లక్ష్మీనగరం గ్రామంలో చిన్ని కృష్ణుడి అవతారంలో బాలుడు

రూ.41 కోట్లు మంజూరు

మణుగూరురూరల్: పినపాక నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.41.28 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు. గురువారం ఈ మేరకు జీఓ నెంబర్242 విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ.. మండలంలోని బుగ్గ, ఖమ్మంతోగు నుంచి బుడుగుల వరకు రూ.8.75కోట్లతో, మణికంఠనగర నుంచి రాజీవ్‌గాంధీనగర్ వరకు(కాసినకుంటపై) రూ.30లక్షలతో, ఆర్అండ్‌బీ రహదారి నుండి గుట్టమల్లారం వరకు రూ.30లక్షలతో రహదారి పనులు చేపట్టనున్నామని అన్నారు. అడిగిందే తడవుగా సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

బ్రిడ్జి మరమ్మతులు చేస్తా..

కరకగూడెం: ఇటీవల మండలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న కరకగూడెం–చిరుమళ్ల బ్రిడ్జి కోతకు గురైంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు కోతకు గురైన బ్రిడ్జిని గురువారం సందర్శించి మరమ్మతు పనులు ప్రారంభిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కరకగూడెం: చిరుమళ్ల బ్రిడ్జిని సందర్శిస్తున్న విప్ రేగా కాంతారావు

12న విద్యుత్ వినియోగదారుల కోర్టు

ములకలపల్లి: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో ఈనెల 12వ తేదీన విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహించనున్నట్లు టీఎస్ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎస్.వేణుగోపాలాచారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడం, వోల్టేజీ హెచ్చుతగ్గులు తదితర సమస్యల పరిష్కారానికి లిఖితపూర్వక ఫిర్యాదులు ఈ కోర్టులో అందించవచ్చని తెలిపారు. ములకలపల్లి, పాల్వంచ మండలాల వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నూతన షెడ్లు నిర్మించాలి

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీవీకాలనీలో ఉన్న ఎంసీ క్వార్టర్లలో కార్లను నిలుపుకునేందుకు నూతన షెడ్ల నిర్మాణ పనులను త్వరగా చేపట్టి పూర్తి చేయాలని జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి నాసర్‌పాషా, కార్మికులు సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కురుస్తున్న వర్షాలకు కార్లు పాడైపోతున్నాయని, వెంటనే షెడ్లను పూర్తి చేయాలని కోరారు.

కార్పొరేట్ శక్తులకు రాయితీలు



భద్రాచలంఅర్బన్: ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న మిడియం బాబురావు, నాయకులు



బూర్గంపాడు: నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

భద్రాచలంఅర్బన్: కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం పేదలపై పన్నుల భారం మోపుతూ కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తోందని మాజీ ఎంపీ మిడియం బాబూరావు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంపన్నులకు కొమ్ముకాస్తూ పేదవారిపై అన్ని రకాలుగా భారాలు మోపుతున్నారని అన్నారు.

పార్టీని నిర్మించడమే నివాళి

భద్రాచలం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి క్షేత్రస్థాయిలో నిర్మించడమే టీవీఆర్ చంద్రంకు తామిచ్చే ఘన నివాళి అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు అన్నారు. టీవీఆర్ చంద్రం 17వ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఆపై పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో మిడియం బాబురావు మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కీ బాలరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భుక్య రమేష్, ఎం. రేణుక, సున్నం గంగ, పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, వై. వెంకట రామారావు, పి.సంతోష్ కుమార్, ఎస్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, బి.కుసుమ, ఎస్.నాగరాజు, ఫిరోజ్, లక్ష్మణ్ పాల్వంచ నాయకులు సత్య తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఖండించాలని సీపీఎం నియోజకవర్గ కోకన్వీనర్ కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ములకపాడులో సీపీఎం ఆధ్వర్యంలో పెరిగిన నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ అధికారంలో వచ్చాక నిత్యావసరాల ధరలు పెరిగి ప్రజలపై పెను భారం పడిందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, నిమ్మల మధు, గుడ్ల సాయి రెడ్డి, మడకం మహేంద్రనాథ్, కురసం రామచెట్టి, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తు గురువారం బూర్గంపాడులో సీపీఎం ఆందోళన చేపట్టింది. బూర్గంపాడు ప్రధానకూడలిలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి కేంద్రం సామాన్యుడిపై ఆర్థికభారం మోపిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాపినేని సరోజని, ఎస్‌కె.అబీదా, బయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, బర్ల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

43 కేసులు పరిష్కారం

మణుగూరురూరల్: మణుగూరు ప్రథమశ్రేణి జ్యుడిషియల్ కోర్టు ఆవరణలో గురువారం నిర్వహించిన ప్రీ లోక్ అదాలత్‌లో 43 కేసులు పరిష్కారమయ్యాయి. మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడు, అశ్వాపురం ఏడు, ఏడూళ్ళబయ్యారం మూడు కేసులతో పాటు 29 డ్రంక్అండ్ డ్రైవ్, పెటీ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఈ నెల 9వ తేదీన కోర్టు ఆవరణలో మెగా జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎం శ్రీనివాసరావు, కుర్మా విజయ్‌రావు, జాడి చొక్కయ్య, శైలజ, సర్వేశ్వరరావు, వాసవి, రుద్ర వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు

మెయిన్ కేంద్రాలుగా మార్చాలి

దుమ్ముగూడెం: ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి డిమాండ్ చేశారు. గురువారం ములకపాడులో చర్ల, దుమ్ముగూడెం మినీ అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో జనాభా ప్రాతిపదికన, కేంద్రాలకు వచ్చే పిల్లలు తల్లుల సంఖ్యను ఆధారంగా మెయిన్ అంగన్‌వాడీగా మార్చడానికి షరతులుగా పరిగణించారని, అలాంటివి ఏమీ లేకుండా మార్చడానికి జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మినీ అంగన్‌వాడీ టీచర్లకు మెయిన్ టీచర్లతో సమానంగా వేతనం, బెనిఫిట్లు అందజేయాలని కోరారు. డిమాండ్ల పరిష్కారం కోసం సెప్టెంబర్ 11వ తేదీ నుంచి జరుగుతున్న రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కొరసా చిలకమ్మ, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చర్ల, దుమ్ముగూడెం ప్రాజెక్ట్ నాయకురాలు కమలాదేవి, కృష్ణవేణి, సావిత్రి, సుశీల, రాణి, సరిత, జ్యోత్స్న, ఆదిలక్ష్మి, లక్ష్మి, తిరుపతమ్మ, సమ్మక్క, చర్ల దుమ్ముగూడెం ప్రాజెక్టులకు సంబంధించిన మినీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

అశ్వారావుపేటరూరల్: మండల కేంద్రంలోని నందమూరినగర్ వద్ద గురువారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ధర్మ శాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ వారిచేత పూర్ణ పుష్కలంబ సమేత హరిహరిపుత్ర అయ్యప్ప స్వామి వారి దేవాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి, నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, మాజీ జెడ్పీటీసీ జేకేవీ రమణారావు, సర్పంచ్‌లు, నాయకులు, ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్లు ప్రారంభం..

స్థానిక ఐకేపీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా వ్యవసాయ పనిముట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అద్దెకు వ్యవసాయ యంత్రాలు అందజేయడం సన్న, చిన్నకారు రైతులకు ఉపయోగకరమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఐకేపీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వరరెడ్డి, సీసీలు, గ్రామ దీపికలు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

నాసిరకంగా భవన నిర్మాణం



భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ములకలపల్లి: మాధారం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు నాసిరకంగా చేస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ఆరోపించారు. గ్రామశివారులో నిర్మిస్తున్న భవనాన్ని గురువారం సీపీఎం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ముదిగొండ మాట్లాడుతూ.. భవన నిర్మాణంలో స్థానికంగా లభించే మట్టితో కూడిన ఇసుకనే వినియోగిస్తున్నారని ఆరోపించారు. ఇటుకలు కూడా నాసిరకంగా ఉన్నాయని అన్నారు. ఇలా ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నప్పటికీ సంబంధితశాఖ అధికారులెవరూ స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఉన్నతాధికారులు తగుచర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నాయకులు, మాధారం గ్రామస్తులు ఊకంటి రవికుమార్, గడ్డం వెంకటేశ్వర్లు, వినోద్, రాజసూర్య, ముదిగొండ రవికుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల చదువుకు సాయం

భద్రాచలంఅర్బన్: జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడు బచ్చు సాగర్ సతీమణి రూపశ్రీ పుట్టిన రోజు సందర్భంగా పెయింటర్ సునీల్ పిల్లలు శృతి, ప్రశాంత్‌లకు విద్య నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయాన్ని గురువారం జిల్లా మహాసభ అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. సహకారాన్ని అందించిన బచ్చు సాగర్‌ను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి నాళ్ల సాయచంద్, వాసవి ఆలయం అధ్యక్షుడు పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, అంపోలు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

దమ్మపేట: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్‌నే అని ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు, పొంగులేటి అనుచరుడు జారే ఆదినారాయణ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జోడో యాత్ర ప్రారంభించి గురువారం నాటికి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. సమావేశంలో జారే ఆదినారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పానుగంటి సత్యం, మద్దిశెట్టి సత్యప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, పర్వతనేని ప్రసాద్, కక్కిరాల రమేష్, ఏసుమణి, చిన్నశెట్టి చిట్టిబాబు, చామర్తి గోపిశాస్త్రి, సాయిల నర్సీ, చక్రాల మల్లేశ్వరరావు, రొయ్యల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర పూర్తయి ఏడాది అయిన సందర్భంగా బట్టా విజయగాంధీ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని బీజీ కొత్తూరు నుంచి అశ్వాపురం వరకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, గుండాల మండల అధ్యక్షుడు కొడెం ముత్యంచారి, ఎంపీటీసీ బేతం రామకృష్ణ, సర్పంచ్‌లు పాయం వెంకటేశ్వర్లు, శర్వ వెంకటేశ్వర్లు, తాటి వీరాంజనేయులు, మాజీ సర్పంచ్ బొర్రా శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: భారత్ జోడో యాత్ర పూర్తయి ఏడాది కావడంపై గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అశ్వారావుపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక రింగ్ రోడ్ సెంటర్‌లోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత జంగారెడ్డిగూడెం మార్గంలోని కాకతీయ గేట్ దగ్గర నుంచి శ్రీ పొట్టి శ్రీరాములు సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, ఖమ్మం రోడ్‌లోని తహసీలాందర్ కార్యాలయం వరకు బైక్‌లతో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం రింగ్ సెంటర్లో కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పంచారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జ్యేష్ట సత్యనారాయణ, వీరభద్రరావు, దాసరి నాగేంద్రరావు, మాజీ సర్పంచ్‌లు పొట్టా రాజులు, కారం ఎర్రయ్య పాల్గొన్నారు.

మణుగూరురూరల్: అంబేద్కర్ సెంటర్ నుంచి సురక్షాబస్టాండ్ మీదుగా తిరిగి అంబేద్కర్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు మణుగూరు కాంగ్రెస్ నాయకులు భారీ పాదయాత్ర నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు, చందా సంతోష్‌కుమార్, బీరం సుధాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, ఉపసర్పంచులు పుచ్చకాయల శంకర్, తరుణ్‌రెడ్డి, వెంకట్రావు గౌడ్, బాజీ, కనకయ్య, కరకగూడెం అధ్యక్షుడు హుస్సేన్ పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: దేశ ప్రజల సమైక్యత కోసం రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర ప్రారంభించి ఏడాది పూర్తైన సందర్భంగా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్ఫూర్తి ర్యాలీ నిర్వహించారు. పలువు నాయకులు మాట్లాడారు. దుర్గాప్రసాద్, రవికుమార్, సరెళ్ల నరేష్, మహ్మద్ ఖాన్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు, సుదీర్, వెంకటేష్ పాల్గొన్నారు.



అశ్వారావుపేటరూరల్: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



మణుగూరురూరల్: పాదయాత్ర నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే పాయం, కాంగ్రెస్ నేతలు



దమ్మపేట: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న జారే ఆదినారాయణ, నాయకులు